ఖుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ జిల్లా.

ఆజ్ఞాపత్రము

నెం./జి.పి/ బాచుపల్లి /6/2017-18 తేది: 3/6/17

Under section 120 and 121 of A.P.P.R Act 1994 and Rules Issued under G.O.Ms.No.87 PR(PS-IV) Dt.26-02-2002 and G.O.Ms.No.168 Dt.07-04-2012 Municipal administration & Urban development dept. Andra Pradesh building rules 2012, from time to time rules issued by HMDA are applicable.

1. పేరు : PRANEETH PROJECTS
2. తండ్రి/భర్త : --
3. విలాసము : BACHUPALLY
4. ఆర్జీ సమర్పించిన తేదీ : 20-04-2017
5. నిర్మాణమునకు అనుమతించిన ప్రదేశము : బాచుపల్లి
6. అనుమతించబడిన స్థల వివరములు : సర్వేనెం.8 Part,11Part & 13 A Part ప్లాట్ నెం. --.
7. అనుమతించబడిన నిర్మాణము వివరములు : 5 Towers (1Still+5) & Club House (G+2)
8. ఫీజుల వివరములు A.బెటర్ మెంట్ : రూ. 0.00 రశీదు నెం : 15592 తేదీ : 3/6/17

B. గృహనిర్మాణ అనుమతి మంజూరు రుసుము: రూ. 1784293.00

C.ఇతరములు: రూ -

మొత్తము : రూ. 1784293.00

పంచాయతి కార్యదర్శి
EXECUTIVE OFFICER
గ్రామ పంచాయతీ బాచుపల్లి
Grama Panchayat Bachupally,
Quthbullapur (M), Medchal (Dist.)

## నిర్మాణ నిబంధనలు

1. ఆమోదించబడిన ప్లాను ప్రకారము మాత్రమే స్థలము పై నిర్మాణము గావించవలెను.
2. పంచాయతి అనుమతికి భిన్నముగా ఎట్టి సవరణలుగూడ ప్లానులో మరియు నిర్మాణములో జరుపరాదు.జరుపవలసినచో పూర్వ అనుమతి పొందవలయును.
3. బిల్డింగ్ రూల్స్ ప్రకారము పబ్లిక్ రోడ్డు నుండి భవనముకు ధరఖాస్తుదారుడు తన స్థలములో కనీసము 5 అడుగులు, వెనక వైపున 3 అడుగులు మరియు మిగతా దిశలయందు 3 అడుగులు ఖాళీ వదలి భవన నిర్మాణము అనుమతి ప్రకారము గావించవలయును.
4. నిర్మాణము అనుమతి నుంచి 36 మాసములో పూర్తి చేయవలయును.అనగా 3 సంవత్సరముల లోపల నిర్మాణము పూర్తిగా గావించుకోవలసియుండును.
5. గడువు గతించిన అనుమతికై ఒక మాసము ముందుగా అర్జీ సమర్పించి రెన్యూవల్ గావించుకోవలసి యుండును.
6. గ్రామ పంచాయతి సంబందిత ఖాళీ స్థలములు,రోడ్లు,వీధులు,మరియు డ్రైయినేజీలపై ఎట్టి నిర్మాణము చేయరాదు.ఆక్రమించరాదు.అట్లు భిన్నముగా చేసినచో యజమాని స్వంత ఖర్చుతో తొలగించవలసియుండును.
7. పాయిఖానా దొడ్డి,సెప్టిక్ ట్యాంకు టైపుతో ఆమోదించబడిన టైపు డిజైనుతో కట్టుకొనవలయును.ప్రతి గృహము సెప్టిక్ లాట్రిన్ మాత్రమే కలిగియుండవలయును.
8. మురికి కాలువల నీరును రోడ్డుమీదకు వదలకూడదు .మరియు గ్రామ పంచాయతి అనుమతి లేకుండా గ్రామపంచాయతి మురికి కాలువయందు కలుపరాదు.
9. ఆమోదించబడిన ప్లానులు ఎల్లవేళల నిర్మాణము జరుగు స్థలములో పంచాయతి అధికారులు లేదా వారి సిబ్బంది పరిశీలన నిమిత్తము కోరినచో ప్రదర్శింపవలయును.లేనియెడల నిర్మాణము ఆపుదల చేయబడును.
10. స్థల యాజమాన్యము గురించి తగాదాలు వగైరాలకు పంచాయతికి ఎట్టి బాధ్యత నుండనేరదు.
11. సమయానుసారముగా గ్రామపంచాయతిచే జారీ చేయబడు ఇతర నిబంధనలు గూడ పాటించవలసి యుండును.
12. గృహనిర్మాణము,పునర్నిర్మాణములు పూర్తి చేసిన తేదీ లేదా గృహములో ప్రవేశించిన తేదీ ఏది ముందు జరుగునో అట్టిద్ది లిఖిత పూర్వకముగ కార్యాలయమునకు తెలుపవలయును.
13. భవన నిర్మాణము చేయు ప్లాటు యొక్క కొలతలు రిజిస్టరు దాక్యుమెంటులో చూపిన కొలతలకు భిన్నముగాయుండరాదు.
14. ఒకవేళ ఎవైనా టేదాలు ఉన్న యెడల ఇట్టి భవన నిర్మాణ అనుమతి ఏటువంటి నోటీసులు లేకుండానే రద్దుపరుచబడును.
15. పై షరతులకు భిన్నము జరిగినచో ఇవ్వబడిన అనుమతి తిరిగి ఎట్టి నోటీసు లేకుండానే రద్దు చేయబడును.
16. వర్షపునీటి ఇంకుడు గుంటలు నిర్మించుకొనవలెను.కాలుష్య నివారణ కొరకు చెట్లు పెంచవలెను.
17. రాష్ట్ర ప్రభుత్వము నుండి గానీ కేంద్ర ప్రభుత్వము నుండి గాని లేక ప్రభుత్వ సంస్థలనుండి గాని ఏదైనా అభ్యంతరములు వ్యక్తమైనచో ఇట్టి నిర్మాణ అనుమతిని ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీకి సర్వ హక్కులు ఉన్నయని తెలియజేయనైనది.
18. ఈ అజ్ఞా పత్రము స్థలముపై ఎలంటి స్థల దృవీకరణ ఉండనేరదు.

పంచాయతి కార్యదర్శి
EXECUTIVE OFFICER
గ్రామ పంచాయతీ బాచుపల్లి
Grama Panchayat Bachupally,
Quthbullapur (M), Medchal (Dist.)

శ్రీ/శ్రీమతి: PRANEETH PROJECTS

తండ్రి/భర్త: --.

HMDA Proc.No : 000294/MED/R1/U1/HMDA/14102016,dated:11-01-2017

For PRANEETH PROJECTS

Scanned by CamScanner